భారతి
జనవరి సంచికలో
"రంగుటద్దాలు"
"దీపక్ రాగం"
తప్పక చదవవలసిన కథలు

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 279

ఆంధ్రపత్రిక

301902

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సరకుల వెంటనే డిలివరీ చేయుటకు
పూచీ పడెదము
తంతి: "ARULMART" ఆఫీసు ఫోన్: 21807 నివాసం ,, : 62809
మోతిబాబా ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్
హెడ్ ఆఫీసు: వరదా ముత్తియప్పన్ వీధి, మద్రాసు 1
తిరుచ్చి, దిండిగల్ మీదగా మధురకు ప్రతిదినం పార్సిల్ సర్వీసు
బ్రాంచీలు: తిరుచ్చి, దిండిగల్ & మధుర.
వరసమైన రేట్లు. త్వరితమైన సేవ.
ప్రొప్రయిటర్లు: జ్యోతి వేస్ట్ పేపర్ కంపెనీ

గురువారం 12-1-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

సిక్కింరాజును భారతవ్యతిరేకిగ మార్చాలని నేపాలీల ప్రయత్నం

ఖాట్మండూ వార్తాపత్రిక దుర్బోధ

ఉత్తరోత్తరా భూటాన్‌ను లోబర్చుకుని బర్మా దాకా ప్రాబల్యం విస్తరించుకోవచ్చని సూచన

ఖాట్మండూ, జనవరి 11: సిక్కింతో నేపాల్‌కు గల సహజ సాన్నిహిత్యాన్ని సత్సంబంధాలను నేపాల్ తన స్వంత ప్రయోజనాలు సాధించుకునేందుకు పూర్తిగా వినియోగించుకొని తీరాలని భారత వ్యతిరేకి అయిన ఒక నేపాలీ వార్తాపత్రిక నేడు ప్రకటించింది.

నేపాల్ సిక్కిం ప్రభువును మంచి చేసుకొని తన వాడుగా చేసుకోవాలని కూడా ఈ పత్రిక ప్రకటించింది.

సిక్కిం జనాభాలో 71 శాతం నేపాలీలు. నేపాల్ జాతీయభావం ప్రజ్వలించి వ్యాప్తి కొందితే ముందు సిక్కిం ఆ తరువాత భూటాన్, ఆ పైన అస్సాం, పిదప బర్మా సరిహద్దువరకూ నేపాల్ జాతీయత విస్తరిస్తుంది. ఈ భయంతోనే భారతదేశం సిక్కింలోని నేపాలీలకు ఏ విధమైన అవకాశాలనూ ఇవ్వటం లేదు. రెండవ ప్రపంచ సంగ్రామానంతరం రెండు మూడు సంవత్సరాలు నేపాల్ జాగ్రత్తగా విశాల దృష్టితో వ్యవహరించి ఉన్నట్లయితే నేడు నేపాల్ దేశపటం మరోవిధంగా ఉండేది.' అని ఈ పత్రిక వ్రాసింది.

జరిగిన ప్రథమ జనరల్ ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్ తనవిజయాన్ని సంఖ్యాబలాన్నీ సాధించింది. దిగువసభలో 109 స్థానాలలో 74 స్థానాలు గెలుచుకుంది. నేపాలీ కాంగ్రెస్ నాయకుడు గౌరవనీయుడైన సమర్థుడైన రాజకీయ నాయకుడు. ఆయన ప్రజావిశ్వాసం పొందిన ప్రధాని కాగలిగాడు' అని కూడా ఈ ప్రకటన తెలియచేస్తున్నది.

నేపాల్‌లో ప్రజాస్వామ్య ఉద్ధరణ: బ్రిటిష్ కార్మికపక్ష తీర్మానం

లండన్, జనవరి 11: బ్రిటన్ ప్రభుత్వం నేపాల్ రాజు పై తనకున్న పలుకుబడినంతా వినియోగించి నేపాల్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగేటట్లు చూడాలనీ, ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుల విడుదలను సాధించాలనీ బ్రిటిష్ కార్మికపక్ష జాతీయ కార్యవర్గం ఒక అధికారప్రకటన చేసింది.

పార్టీ అధిష్ఠానవర్గ సమావేశం తరువాత పై ప్రకటన జారీ చేయబడింది.

"నేపాల్‌లో ప్రథమంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని రద్దుచేయటం, పార్లమెంటు ఉభయసభలనూ రద్దుచేయటం, రాజకీయపక్షాల అన్నిటినీ రద్దు చేసే విషయంలో నేపాల్ రాజు మహేంద్ర తీసుకున్న నిర్ణయంవల్ల ఆసియాలో ప్రజాస్వామ్యసంస్థలు వృద్ధి కావటానికి మరొక తీవ్రప్రమాదం ఏర్పడింది."

"1959 ఫిబ్రవరిలో నేపాల్‌లో నేడు అందజేశారు.

సమాధానం వివరాలు వెల్లడికాలేదు.

1958 నుంచి పనిచేయకుండావున్న అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షహోదాలో భారత్ ఈ సంఘసమావేశం తిరిగి జరిపేందుకు కృషిచేయ్యాలని లార్డ్‌హోమ్ తనలేఖలో సూచించారనుకుంటున్నారు.

ఢిల్లీలో 1600 మంది అకాలీల విడుదల

చీఫ్‌కమీషనర్ ఉత్తరువు

న్యూఢిల్లీ, జనవరి 11: అకాలీ ఆందోళన సందర్భంగా గత 7 మాసాలలోనూ అరెస్టయిన 1600 మంది అకాలీలనూ బేషరతుగా విడుదల చేయమని ఢిల్లీ చీఫ్ కమీషనర్ శ్రీ భగవాన్ సహాయ నేడు ఉత్తరువులు జారీ చేశారు.

[illegible] చర్చలలో పాల్గొన్న వారి [illegible] ఆ చర్యలను ప్రోత్సహించిన వారి పట్ల ఢిల్లీ పాలకులు తమ అభియోగాలను ఉపసంహరించుకోవటంలేదు.

[illegible] ప్రకటింపబడిన 21 [illegible] (వీరిలో 14 మంది సిఖ్‌గంజ్ [illegible] దాక్కున్నారు) కేసులను [illegible] తీసివేయటం కాదని ఢిల్లీ డిప్యూటీ [illegible] కమిషనర్ శ్రీ బెనర్జీ నేడు వెల్లడించారు.

[illegible] గంటలలోపల ఢిల్లీ జైలు అధికారులు 1600 మంది కైదీలను విడుదల చేస్తారనీ మూడు వాలుగు రోజులలో [illegible] విడుదల చేస్తామని [illegible] తెలియజేశారు.

[illegible] నిన్న జరిగిన [illegible] గ్రామ్, పంజాబ్, చండీఘర్, కన్నాట్ [illegible] ప్రముఖ సిఖ్ నాయకులు [illegible] ఉపసంహరించబడిన విషయాలను [illegible] జరుగుతుంది. అందో [illegible] ఈ విషయాలను ఆ ప్రదేశాలలో జరుగుతున్నందున అందో [illegible] ఉపసంహరించవలసిన అవసరం లేదని శ్రీ బెనర్జీ అన్నారు.

అనితాబోస్

న్యూఢిల్లీ, జనవరి 10: నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుమార్తె, కుమారి అనితాబోస్ [illegible] తమయం కలకత్తా నుంచి కటక్ వచ్చారు. [illegible] జన్మస్థలమైన పూర్వీకుల గృహాన్ని [illegible] సందర్శించారు. అందులో నేడు, నేతాజీ [illegible] సేవాదళ్ పేరిట ఒక ధర్మాస్పత్రి [illegible] నడుస్తూన్నది.

[illegible] వారు, నేతాజీ చదువుకున్న రావన్‌షా [illegible] సూపర్టు పాఠశాలలను సందర్శించారు.

ఆసియా తటస్థ రాజ్యంలో 14 రాజ్యాల సమావేశం

కాంబోడియా సూచనకు క్రుశ్చేవ్, డిగాల్, హోచిమిన్‌ల సమ్మతి

నామ్‌పెన్ (కాంబోడియా), జనవరి 11: లావోస్‌పై చర్చకు 14 రాజ్యాల మహాసభను ఏర్పాటుచేయాలనే కాంబోడియా ప్రతిపాదనకు సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, ఫ్రాంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్, ఉత్తరవియత్నామ్ అధ్యక్షుడు శ్రీ హోచిమిన్ అంగీకరించినట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది. ఆసియాలోని ఒక తటస్థరాజ్యంలో ఈ సమావేశం జరుగుతుంది.

పై ప్రతిపాదన ప్రకారం ఈ సమావేశంలో 1954 వ సంవత్సరపు జెనీవా ఒప్పందంపై సంతకాలుచేసిన రాజ్యాలు లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలో సభ్యత్వంకల మూడు రాజ్యాలు, అమెరికా, లావోస్ పాలకుల పక్షాలు కూడా పాల్గొంటవి.

శాండీస్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 11: లావోస్‌లో పరిస్థితి ప్రమాదకరమని భారత, బ్రిటన్‌లు రెండూ అభిప్రాయపడుతున్నట్లు బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధాలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూతో గంటన్నర సేపు సంభాషించినమీద శ్రీ శాండీస్ విలేఖరులతో ముచ్చటిస్తూ లావోస్‌లో పోరాటం కొనసాగితే విదేశాలు రెచ్చిపోయి జోక్యంచేసుకొంటే పరిస్థితి ఏర్పడగలదన్నారు.

లావోస్‌లోని అంతర్జాతీయశాంతి పర్యవేక్షణ సంఘం తిరిగి పనిచేసేందుకు భారత, బ్రిటిష్ ప్రభుత్వాలు ఇతర ప్రభుత్వాలతో సంప్రదిస్తున్నవన్నారు.

జవాబు సమర్పణ

లండన్, జనవరి 11: లావోస్ సమస్యపై బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ వారాంతింలో వ్రాసిన లేఖకు భారతప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం పంపారు. ఇక్కడి భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ టి. ఎన్. కౌల్ శ్రీ నెహ్రూ జవాబును లార్డ్ హోమ్‌కు అందజేశారు.

సమాధానం వివరాలు వెల్లడికాలేదు.

1958 నుంచి పనిచేయకుండావున్న అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షహోదాలో భారత్ ఈ సంఘసమావేశం తిరిగి జరిపేందుకు కృషిచేయ్యాలని లార్డ్‌హోమ్ తనలేఖలో సూచించారనుకుంటున్నారు.

లావోస్ హెచ్చరిక

రష్యా ఆయుధాల సప్లయి పై

వియన్‌తియన్, జనవరి 11:— లావోస్‌లోని వామపక్ష దళాలకు విమానాలలో ఆయుధాల సప్లయిని రష్యా వెంటనే నిలిపివేయకపోతే అందువల్ల రాగల ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు తక్షణచర్యలు, తీసుకొనడం తప్పదని లావోస్ ప్రభుత్వం హెచ్చరించింది.

లండన్‌లోని సోవియెట్ రాయబారిద్వారా మాస్కోకు ఆ హెచ్చరిక అందజేయబడింది.

సింహళంలో భాషా వివాదం

లండన్, జనవరి 10: లండన్ టైమ్సు పత్రిక యీవేళ సింహళంలోని భాషా సమస్యలను సమీక్షించింది. ఈ సందర్భంలో సింహళ ప్రభుత్వం, తమిళ ఫెడరల్‌పక్షం మధ్య రాజీ ఒక్కటే మార్గమని సలహా యిచ్చింది.

ప్రభుత్వ యజమాన్యంలోవున్న పాఠశాలల్లోనే గాకుండా ఉత్తర, తూర్పు రాష్ట్రాలలోని తమిళులనుంచి గూడా శాంతియుత ఆందోళనలను సింహళ ప్రభుత్వం ఎదుర్కొంటున్నదని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

ఇటువంటి రకమైన విషయంలో తప్పొప్పులు ఒక్కసారి తెలియవు. పూర్వపు శ్రీ బండారనాయకే ప్రభుత్వం, ప్రస్తుతపు ఆయన భార్య ప్రభుత్వమూ ఈ భాషా వివాదంలో రెండు వైపులనుంచి విమర్శింపబడుతున్నాయి. అదృష్టవశాత్తూ, సింహళ భాషా వాదులు తాము చేయదలచుకున్న ఆందోళనను ఆపివేశారు.

కాంగ్రెస్‌లో కృషికి పదవీత్యాగం'

ఐదేళ్ల పిమ్మట తిరిగి ప్రభుత్వ పదవులు

సంజీవరెడ్డి కొత్త వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11: ప్రభుత్వాధికారంలో ఐదేళ్ల పాటువున్న కాంగ్రెస్‌వారు గద్దెదిగి కాంగ్రెస్‌సంస్థను పటుతరం చెయ్యడానికి పట్టుబట్టి కృషిచెయ్యాలని భావనగర్ కాంగ్రెస్‌మహాసభ అధ్యక్షుపనంగంలో తాను చేసినసూచన గురించి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న నిక్కడ పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ ఐదేళ్లు కాంగ్రెస్‌వ్యవస్థపని చూచిన మీదట తిరిగి వారు పదవులకు వెళ్ళవచ్చునన్నారు.

"పదవి వదలుకోవడంలో ఓ ఆనందంగా వుంది. నాసూచన ప్రయోజన కరమని నిరూపితి మయినప్పుడు అధికారంలో వున్నవారు మరింత తీవ్రముగా ఆలోచించగలరు" అని కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తన సూచనను కొందరు పాటించగల రనే ఆశాభావాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు వ్యక్తపరచారు.

"మీ సూచన ప్రభావం ఇప్పటికి ఎలా వుంది?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా "ఇంత చప్పునే ఎలా చెప్పడం. నేనెవ్వరి అభిప్రాయాలూ కోరలేదుగా" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెస్ వ్యవస్థ పనికి ప్రభుత్వ పదవులకంటె ప్రాధాన్యం ఇవ్వాలనే తాను చెప్పదలచానన్నారు.

అధికారంలోవున్న కాంగ్రెసులు దిగి వస్తే కాంగ్రెసు సభ్యులలో వారికి సన్నిహిత సంబంధాలు ఏర్పడుతవి. కాంగ్రెస్ సంస్థలో అయిదేళ్లు పనిచేసి తమ పదవికి తిరిగి వెళ్లి వచ్చుకదా" అని అన్నారు.

కాంగ్రెస్ వజ్రోత్సవ సప్తాహము

జనవరి 30 నుండి ఫిబ్రవరి 5 వరకు

న్యూఢిల్లీ, జనవరి 11: కాంగ్రెస్ వజ్రోత్సవసప్తాహాన్ని జనవరి 30 నుండి ఫిబ్రవరి 5 వరకు 'కాంగ్రెస్' జరుపుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

గతవారం భావనగర్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాల ఫలితాలను ప్రజలకు విశదపరచేందుకు బహిరంగ సమావేశాలతోటి ప్రదేశ్ అంతటా వజ్రోత్సవసప్తాహాన్ని జరుపవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు కోరబడినవి.

ఆంధ్రతెలంగాణారాయలసీమల్లో ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశాలు

వంతులప్రకారం జరగాలని కార్యవర్గ నిర్ణయం

రాజకీయ మహాసభ కర్నూలులో ఏప్రిల్ లేదా మేలో ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేటి సమావేశంలో ఏప్రిల్ చివరివారంలోగాని, మే మొదటివారంలోగాని కర్నూలులో ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ సమావేశాన్ని జరుపుటకు నిశ్చయించారు.

రాష్ట్రకాంగ్రెస్‌సర్వప్రతినిధిసంఘం రాష్ట్రంలోనిమూడు ముఖ్యప్రదేశాలైన రాయలసీమ, తెలంగాణా, సర్కారులలో సమావేశమవాలని పార్టి ప్రధాన సంఘంవారు నిర్ణయించాడు.

వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రచారానికి వలసిన డబ్బును ప్రోగు చేయడానికి, నిర్వహణకు రెండు సంఘాలను నియమించారు.

జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే పద్ధతికూడా నిర్ణయమయింది. వీటిని అఖిలభారత కాంగ్రెస్ సంఘానికి అనుమతికొఱకు పంపిస్తారు.

కొమింటాంగ్ సేన మళ్లీ బర్మాలోతిష్ఠ

రంగూన్, జనవరి 10: బర్మా సైన్యాలపై పెద్ద పెట్టున విజృంభించి తరిమివేసిన జాతీయ చైనా సైనికులు తిరిగి తమ ప్రధాన స్థావరం కెంట్‌లప్‌వద్ద చేరుకుంటున్నట్లు వార్త అందింది. బర్మా సైన్యం ముందుకుసాగకుండా అడ్డు పడటమే వీరి లక్ష్యమట. వీరిలో ముగ్గురు సేనానులతోసహా 200 మంది నష్టపడ్డారట. 400 మంది కైదీలు కూడా చిక్కిపోయారు.

బర్మాకు 1949 లో పారిపోయివచ్చి చెదురుగా తిరుగుతున్న ఈ సైనికుల సంఖ్య 5800 వరకు ఉన్నదట. దక్షిణాన సరిహద్దు చౌకీలు నెంకొల్పే నిమిత్తం ఈ మూలాలను తుడిచిపెట్టేందుకు బర్మా సైన్యాలు ఈ చర్యలు ప్రారంభించాయి. కెంగ్‌టుంగ్‌వద్ద నాలుగు గ్రామాలను కొమింటాంగ్ దళాలు ఖాళీచేసి 100 మైళ్ళు వెనక్కి వెళ్లాయి. ఇంచుమించు థాయిలెండు, లావోస్, సరిహద్దులవరకు పారిపోయాయి.

తారాసింగ్‌పై దౌర్జన్య యత్నం: ఖడ్గాలతో రక్షణ

పంజాబీ సుబా వేరొక రూపంలో సాగే సూచన

అమృత్‌సర్, జనవరి 12: నిన్న సాయంకాల మిక్కడి స్వర్ణదేవాలయంలో జరిగిన అకాలీదళసమావేశంలో అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను గేలిచేసి ముష్టిప్రయోగం చెయ్యగలమని బెదరించారు. ఆయనను రక్షించేందుకు వేదికపై గల ప్రముఖులు ఖడ్గాలు పైకితీశారు.

తారాసింగ్ 40 ఏళ్ల రాజకీయజీవితంలో ఇట్టి దుశ్చర్యకు ఇక్కడ గురికావడం ఇదే మొదటిసారి.

10 వేలమంది ఈ సమావేశానికి హాజరైనారు.

పథలో 90 నిమిషాలపాటు అంతా అల్లకల్లోలమైంది. తుదకు అకాలీదళ బలంటిర్లుతారాసింగ్‌కు రక్షణగావుండి, ఫతేసింగ్ నిరశనవ్రతం సాగించిన కుటీరానికి తీసుకొనివెళ్ళారు.

విడుదలానంతరం తొలిసారి ఈసమావేశంలో ప్రసంగించేందుకు శ్రీ తారాసింగ్ లేవగా కొందరు "తారాసింగ్ ముర్దాబాద్" "ఫతేసింగ్ జిందాబాద్" "పంజాబీ సుభా జిందాబాద్" అనే నినాదాలు చేశారు.

అంతట తారా అభిమానులు తారాను బలపరుస్తూ నినాదాలు చేశారు.

ఆ వెనువెంటనే దూరశ్రవణయంత్ర తీగలను త్రెంచివేశారు. కొందరు అవేశపరులు వేదికముందుకు చుట్టివిగించి వచ్చారు. వేదికపైవారు కత్తులు ఒరనుంచి తీసి తారాసింగ్‌కు రక్షణగా పట్టారు. పిమ్మట తారా సింగ్‌ను ఫతేసింగ్ కుటీరానికి తీసుకొని వెళ్ళారు.

కొత్తరూపంలో పంజాబీ సుబా ఉద్యమం

ప్రస్తుతపు పంజాబీ సుబా ఉద్యమం ఉపసంహరించబడిందని, ప్రస్తుత మార్చా రద్దుచెయ్యబడిందని, అయితే రాజ్యాంగబద్ధమైన పద్ధతిలో, ఇతరులను ఒప్పించే తీరులోపూర్తి పంజాబీ ఉద్యమాన్ని అకాలీదళ్ కొనసాగిస్తుందని శ్రీ తారాసింగ్ ఇంతికుముందు విలేఖరులతో గోష్ఠి జరుపుతూ వెల్లడించారు.

మార్చా నిలిపివేయడం "యుద్ధ విరమణ" వంటిదని, ఈమధ్య (శాంతి) కాలాన్ని సంప్రతింపులకు వినియోగించగలమని చెప్పారు.

భాయీ సాబ్

"నాకు అనవసరం ఈ నగ్న సుందరి క్యాలెండర్: దీన్ని ఇల్లు చేరిస్తే మా ఆవిడ మంచినీళ్లు కూడా ఇవ్వదు!"

తృతీయ ప్రణాళికలో రాష్ట్రాల పెట్టుబడుల వృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 11: జాతీయాభివృద్ధిమండలి వచ్చేవారం శుక్ర, శనివారాలలో ఇక్కడ సమావేశమైనప్పుడు తృతీయప్రణాళిక తుదిరూపంపై ఆమోదముద్ర వేయవచ్చునని భావిస్తున్నారు.

రాష్ట్రాలపథకాలకు పెట్టుబడి కనీసం 150 కోట్లు పెరగడం తథ్యమని తాజాపరిస్థితులబట్టి తెలుస్తున్నది.

రాష్ట్రాలు ఎక్కువ నిధులను సమకూర్చడానికి తమ సంసిద్ధతను తెలియజేసినందువల్ల పై మార్పు సంభవమంటున్నారు.

తృతీయ ప్రణాళిక ముసాయిదా ప్రకటించబడిన పిమ్మట రాష్ట్రాలప్రతినిధులు ప్రణాళికా సంఘంవారితో చర్చించినప్పుడు పై విషయం స్పష్టపరిచారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పెట్టుబడుల మొత్తాలు పునర్నిర్ణయించబడినవి కాని ముసాయిదా ప్రణాళికలో ఊదహరించబడిన మొత్తంలో పెద్ద మార్పు ఏదీ వుండబోదని, కొత్త పథకాన్ని ధ్రువపరచడంగురించి జాతీయాభివృద్ధి మండలి చర్చించగలదని భావిస్తున్నారు.

రాష్ట్రాలకు ఎంతెంత మొత్తం కేటాయించాలి, జాతీయ ప్రాధాన్యతే మిటి, వాటిలోముందువెనుక లేమిటి? అన్న విషయాలను సాధ్యసాధ్యాలు, లాభనష్టాలు, నిధులస్థితి ఆధారం చేసుకొని నిర్ణయించగలరని తెలుస్తున్నది.

మొరార్జీ రిబేట్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 11: తృతీయ ప్రణాళిక అమలుకు బ్రిటన్ చెయ్యగల సహాయంగురించి, ప్రణాళికకు మొదటి దఫాగా యిచ్చే అప్పును వినియోగించడంగురించి రేపు (12 వ తేది) బ్రిటిష్ కోశాంగశాఖ మంత్రి సర్ డెన్నిస్ రికెట్ భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ను కలుసుకొన్నప్పుడు చర్చిస్తారు.

66 కోట్లరూపాయలు బుణంగా యివ్వడానికి బ్రిటన్ ఈవరకే తన సంసిద్ధతి సూచించింది.

భారత్ ఇయ్యవలసిన పౌండ్లింపులతో సహా 2600 కోట్ల రూపాయల మేరకు విదేశద్రవ్యం అవసరమై వుంటుందని అంచనావేశారు.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను సిఫార్సు చేసే కార్యక్రమం

రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గము ఇవ్వాళ గాంధి భవనంలో సమావేశమై, వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫార్సుచేసే కార్యక్రమాన్ని నిశ్చయించింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్నంరాజు అధ్యక్షత వహించారు.

శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరేవారు కు 100 రూపాయలు ప్రదేశ్ కాంగ్రెస్‌కు చెల్లించాలి. హరిజనులు, కొండజాతులు అంగులో పగము చెల్లించాలి. వెనుకబడిన జాతులవారు మూడింట రెండువంతులు చెల్లించాలి.

ముక్కోటి ఆంధ్రుల అభిమాన పత్రిక
ఆంధ్రసచిత్ర వారపత్రిక
1961 జనవరి 18 వ తేది
సంక్రాంతి సంచిక
'బాపు' ముఖచిత్రంతో
ముచ్చట గొలిపే ఆకర్షణలతో
వెలువడింది!
★
ఇందులో—
సినీతారలు నాగేశ్వరరావు, జానకి,
రామారావుగార వ్యాసాలు
శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి,
శ్రీ దాశరథిగార్ల కథలు
'బుడుగు'
'మీ న్యాయశాస్త్ర పరిచయమెంత?'-ప్రశ్నావళి
'చాటు కథామంజరి' - బాలలకు కొత్త శీర్షిక
ఎప్పుడూ ఇంతే
వింత గొలుసుకట్టు, ఇంకా ఎన్నో
★
100 పేజీలు
25 నయాపైసలు మాత్రమే!

గంటల పంచాంగం

శార్వరినామ సం॥ పుష్య బ॥ దశమి
1961 సం॥ జనవరి 12 గురువారం
గు॥ దశమి సా॥ 6-45 విశాఖ రా॥ 2-30
వర్జ్యం ప॥ 8-50 ల 10-22 తు॥
వర్జ్యం తె॥ 1-18 ల॥
బ॥ ఏకాదశి జనవరి 13 శుక్రవారం
శు॥ ఏకాదశి తె॥ సా॥ 4-37 అనూరాధ
రా॥ 12-48. శేష వర్జ్యం 7-42 తు॥
వర్జ్యం తె॥ 5-51 ల॥

ఆంధ్రపత్రిక
ఒడుపుగయని యొప్పరించిన
పరపర యుక్తియు తన మదంబున దగుదా
పొరులకు నవి సేయుటనిరి
పూడూరుణము పరమదర్శపథములు శెల్లన్.
(సుభాషితము)

శార్వరినామ సం॥ పుష్య బ॥ దశమి
గురువారం

పరిశ్రమలు: ప్రజల భాగస్వామ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూడూరు పింగాణీఫ్యాక్టరీని రాష్ట్ర పరిశ్రమలశాఖ ఆధ్వర్యంనుంచి తొలగించి ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీని పెట్టి దానివరం చేయాలని నిశ్చయించింది. ఇది హర్షించవలసిన నిర్ణయం. అందుకు కారణాలు చాలావున్నవి. (1) రాష్ట్ర పరిశ్రమలశాఖ అనేక విషయాలను చూస్తూ వుంటుంది. అందుచేత ప్రభుత్వంక్రింద వున్న పరిశ్రమను శ్రద్ధగా పోషించడం ఆ శాఖకు మించిన పని (2) అసలు ప్రభుత్వ సిబ్బంది వ్యాపార పద్ధతులలో ఎప్పుడూ వ్యవహరించలేరు. ఒక ఆర్థికశాస్త్రవేత్త అన్నట్లు ప్రభుత్వోద్యోగి అయినవాడు ఎప్పుడు మంచి వ్యాపారస్తుడు కాలేడు. అతనికి ఎంత సేపూ నియమాలు, నిబంధనల గొడవే తప్ప, ఉత్సాహశక్తితో ఒకపరిశ్రమను నడిపించడం అంతగా చేతనయ్యే పనికాదు (3) ప్రభుత్వం అధ్వర్యంలో వున్న పరిశ్రమలు ఎట్లా పెంపొందుతున్నవో ఆలోచించినా, ఇప్పుడు ఈ నిర్ణయం ఎంతో మంచిదని తేలుతుంది. ఈమధ్య కడపలో పలకల పరిశ్రమను ప్రభుత్వం వశంచేసుకున్నది. ఆతర్వాత ఆ పరిశ్రమ అంతగా ముందుకు సాగలేదు. పైగా చాలా కోట్ల సూతబడిపోయింది. (4) ఒక పరిశ్రమనో అరపరిశ్రమనో అయితే ప్రభుత్వం తన సిబ్బందిచేత నడిపించవచ్చు; అయితే రాష్ట్రంలో పరిశ్రమలు కొన్ని ప్రభుత్వంక్రింద వున్నాయి అందువల్ల ఈ అన్నింటి విషయంలోను శ్రద్ధ వహించడం, ప్రభుత్వానికి వుండే ఇతర కార్యకలాపాలవల్ల అసాధ్యం అయిపోతున్నది.

కేంద్రప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల విషయంలో ఇదే విధానాన్ని పాటిస్తున్నది. ఇటీవల పార్లమెంటులో ఇదే విధానం అనుసరించినట్లు తెలుస్తున్నది. ఇంతకు పూర్వం ప్రభుత్వం ఏర్పరచిన పరిశ్రమలు ఎట్లా పెంపొందుతున్నవో ఆలోచించినా, ఇప్పుడు ఈ నిర్ణయం ఎంతో మంచిదని తేలుతుంది. ఇదివరకు ప్రభుత్వం పరిశ్రమలు నడిపి ఏర్పరచిన పరిశ్రమలు ఎట్లా పెంపొందుతున్నవో ఆలోచించినా, ఇప్పుడు ఈ నిర్ణయం ఎంతో మంచిదని తేలుతుంది. ఇదివరకు ప్రభుత్వం

అబిడ్స్ మీదుగా ఉపమార్గం

త్వరలో పని ప్రారంభం

హైదరాబాద్, జనవరి 11: అబిడ్స్ మీదుగా లక్ష రూపాయల ఖర్చుతో నిర్మించదలచుకున్న ఉపమార్గము పనే, గన్‌ఫౌండ్రి దగ్గరి స్కూలు ప్రాంతంలో రాకపోకల రద్దీ తగ్గుతుంది.

జాన్స్ హాస్టల్ దగ్గర త్వరలో పని ప్రారంభమవుతుందని భావించారు. నగరంలో యిలాంటి ఉపమార్గము చేయటం యిదే ప్రథమం. ఈ ఉపమార్గ నిర్మాణ ప్రతిపాదన బడ్జెట్‌లో చేర్చారు. నగర ఇంజనీరు నిర్మాణ వివరాలను తయారు చేశారు. ఈ ఉపమార్గము ఉపయోగకారిగా వుంటే, యితరచోట్ల గూడా పాదచారులకు యిలాంటి వసతులు (ఉపమార్గాలు) కల్పించబడవచ్చు.

'జాన్స్ హాస్టల్' దగ్గరి, ప్రాంతంలోను బిషప్ సుఖాడ్స్ నివాస ప్రాంతంలో, చాలా పాఠశాలలున్నవి. వాటిలో 15 వేలమందికి పైగా విద్యార్థులున్నారు. రద్దీ ఎక్కువగా వుండే సమయాల్లో ఈప్రాంతాల్లోని ట్రాఫిక్ పోలీసులకు బహుకష్టంగా వుంటున్నది.

రిపబ్లిక్ ఉత్సవాలకు కార్మికులకు సెలవు

ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, జనవరి 11: పారిశ్రామిక సంస్థలలోని కార్మికులు జీతం నష్టం లేకుండా ప్రతిసంవత్సర స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొనేందుకు అనుమతి పొందుతున్నారు. అదేవిధంగా ఈసంవత్సరంకూడా ఈనెల 26 జీతంతోటి సెలవుగా ప్రకటించవలసిందిగా పారిశ్రామిక సంస్థలకు చెందిన తమఅధికారులను రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఈజాతీయ దినంను సెలవు దినంగా యితర పరిశ్రమల యజమానులుకూడా ప్రకటించి సహకరిస్తారని రాష్ట్రప్రభుత్వం భావించింది. 26 వ తేదీ సెలవు దినంగా ప్రకటించనిచోట, ఆ దినంను అదనపు జీతంతోటి సెలవు దినంగానే యజమానులు పరిగణిస్తారని ప్రభుత్వం భావించింది.

విజయవాడ వ్యాయామశాల

మదనమోహన్ లాల్ సందర్శన

విజయవాడ, జనవరి 12: వెయిట్ లిఫ్టింగ్‌లో ఉచితశిక్షణనిచ్చే నిమిత్తం ప్రపంచం ఒలింపిక్స్ భారతప్రతినిధి శ్రీ డి. ఆర్. గోపాల్ యిక్కడ నిర్వహిస్తున్న వ్యాయామశాలను తొమ్మిదవ తేదీన ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి ఉపాధ్యక్షులు, పోలీస్ అడిషనల్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ శివకుమార్ లాల్ సందర్శించారు.

యువకుల శారీరక, మానసికశక్తుల వృద్ధికి ఇటువంటి సంస్థలు అవశ్యకమన ఆయన చెప్పి శ్రీ గోపాల్‌ను అభినందించారు. వ్యాయామశాల శిక్షకుడు శ్రీ కె. రాజారామ మోహనరావు వెయిట్ లిఫ్టింగ్ ప్రదర్శనచేశారు. అనంతరం విందు జరిగింది.

పార్టీని సమావేశపర్చకోరే హక్కు సభ్యులకు వుంది

మాజీ మంత్రి సుబ్బారెడ్డి వివరణ: "సంతకాల"పై విమర్శలకు జవాబు

హైదరాబాదు, జనవరి 11: "శాసనసభ కాంగ్రెస్ పార్టీని సమావేశపర్చవలసినదిగా పార్టీనాయకుణ్ణికోరేహక్కు సభ్యులందరికి ఉంది. ఇది ప్రజాస్వామ్యహక్కు. స్పష్టమైన వర్గతత్వాల ఆధారంగా శాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడంవల్ల ఎక్కువమంది శాసన సభ్యులలో బయలుదేరిన నిస్పృహకు ఫలితంగా ఇప్పుడే యత్నానికి తలపెట్టారు" అని ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ చెప్పారు.

సుబ్బారెడ్డి యింకా యిలా చెప్పారు: రాష్ట్రంలోని పరిస్థితుల గూర్చి అధికారవర్గ వ్యతిరేకులు అధిష్టానవర్గానికి విజ్ఞప్తి చేశారు. ఎందుకు శాసనసభ కాంగ్రెస్ పార్టీని సమావేశపరచవలసిందీ కూడా విజ్ఞాపనలో (తీర్మానంలో) స్పష్టం చేశారు. వ్యక్తిపరమైన పై ఏర్పాటైన పార్టీ కార్యవర్గంను రద్దుపరచాలని కూడా సూచించారు. పార్టీ నాయకుడు శాసన సభ్యుల 'కాంగ్రెస్ పార్టీ' సభ్యుల అందరి శ్రేయస్సును, హక్కులను గౌరవించవలసివుంది. కొంతమంది విషయం మాత్రమే చూడ పూనుకోకూడదు. దురదృష్టవశాత్తు పార్టీ నాయకుడు ఒక ప్రత్యేకవర్గానికి చెందినవారైనారు. గనుకమంత్రివర్గ పక్షంప్రచారం చేస్తున్నవిధంగా దానిని సంతకాల ఉద్యమం అనడానికి వీలులేదు.

శాసనసభలోనూ, కాంగ్రెస్ వ్యవస్థలోనూఅవతలిసభ్యులకు(మంత్రివర్గ పక్షవ్యతిరేకులు), ఇది నచ్చలేదు. ఎప్పటికప్పుడువారిఅభిప్రాయాలుస్పష్టంగావెల్లడిస్తునేఉన్నారు. వారిని ఒకవర్గంగా పరిగణించరాదు. అలాఅనటము కాంగ్రెస్ ప్రతిష్టను నాశనచేయడ మవుతుంది.

మంత్రివర్గ పక్షమే, కాంగ్రెస్ వ్యవస్థలలోని ఐక్యతి, సామరస్యాలకు హానికరమైన వర్గతత్వాన్ని అవలంబిస్తున్నది. దిత్పలితంగా ప్రతిపక్షం ఏర్పడటం సహజము. తమ కార్యకలాపాలను కప్పిపెట్టేందుకు ముఖ్యమంత్రికి వ్యతిరేకపక్షం ఏర్పడినదని, ప్రతిపక్ష సభ్యులకు చెడ్డపేరు తెచ్చేందుకు రిక్వెజిషన్ నోటీసు సంతకాల ఉద్యమంగా చిత్రించి మంత్రివర్గ పక్షము ప్రచారము చేస్తున్నది." శాసన సభ్యులలో భయాందోళనలు కలగడంవల్లనే ఈ నోటీసును సంకల్పించడం జరిగింది.

అధిష్టానవర్గం అభిప్రాయం ప్రజలకు తెలిసేందుకు వీలుగా, అఖిల భారత కాంగ్రెస్ సంఘం కార్యదర్శి నివేదిక నుండి క్రింది వాక్యాలను శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఉదహరించారు.

"గట్టిగా 4 నెలలు గడిచేటప్పటికి, మంత్రివర్గం సాఫీగా పనిచేయటానికి విఘాతం కల్గించిన పరిస్థితి ఏర్పడింది. మంత్రివర్గ సభ్యులు లాంఛన పూర్వకంగా చేసిన నిర్ణయాన్ని త్రోసి రాజని ప్రదేశ్ ఎన్నికల సంఘానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పోటీ చేసే విషయంపై శ్రీ సుబ్బారెడ్డి, (మంత్రివర్గ సభ్యుడు), ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మధ్య అభిప్రాయ భేదాలు ఉత్పన్నమయ్యాయి. 1960 మే 30 వ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశమై యీవిషయము పరిశీలించినది. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మంత్రిగా తన పదవీ నిర్వహణను కొనసాగించే విషయమై కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ సంజీవయ్య, శ్రీ సుబ్బారెడ్డి గార్ల మధ్య వుత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. పరిస్థితుల దృష్ట్యా, తరువాని తనకుతోచిన చర్య తీసుకునేందుకు పార్లమెంటరీ బోర్డు శ్రీ సంజీవయ్యకు అధికారమిచ్చింది. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాజీనామాను శ్రీ సంజీవయ్య అంగీకరించారు. ఈ సంఘటన ప్రజలలో సదభిప్రాయాన్ని కల్గించలేదు. కాంగ్రెస్ వ్యవస్థలో ఎలాటి బలాన్ని చేకూర్చలేకపోయింది.

కాంగ్రెస్ కార్యవర్గానికి 10 మంది నియామకం

సంజీవరెడ్డి ప్రకటన: త్వరలో మరి ముగ్గురి పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11: 21 మంది సభ్యులు ఉండగల కాంగ్రెస్ కార్యవర్గానికి తాను నామినేట్ చేసే 13 మంది సభ్యులలోను 10 మంది సభ్యులపేర్లు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

సభ్యులు: పండిట్ గోవిందవల్లభ పంత్, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, యు. యన్. ఢేబర్, యస్. కె. పాటిల్, షఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, కామరాజ్, యస్. నిజలింగప్ప, మోహన్‌లాల్ సుఖాదియా, కుమారి అభామైతి.

వీరిలో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాదియా తప్పతికిన్నవారందరు క్రిందటి కార్యవర్గ సభ్యులు. ఈ నెలాఖరులోగా తిక్కిన ముగ్గురి సభ్యుల పేర్లు ప్రకటిస్తానని కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు.

భావనగర్‌లో అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఎన్నుకున్న 7 మంది సభ్యులు, కాంగ్రెసు అధ్యక్షుడు నామినేట్ చేసిన 13 మంది సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షునితో కలసి కాంగ్రెస్ కార్యవర్గం సభ్యత్వం 21 అవుతుంది.

గతవారం భావనగర్‌లో ఎన్నికైన సభ్యులు: శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు వై. బి. చవన్, సాదిక్ అలీ, జి. రాజగోపాలన్, సర్దార్ దర్బారాసింగ్, హరేకృష్ణ మహతాబ్ (ఇప్పటి సభ్యులు) డా॥ రామ్ సుభగ్ సింగ్ (యం. పి.).

శ్రీ యస్. కె. పాటిల్ కోశాధికారిగాను, శ్రీ సాదిక్ అలీ, శ్రీ జి. రాజగోపాలన్, కుమారి అభామైతి ప్రధాన కార్యదర్శులుగను ఉంటారని కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకటించారు.

పత్రికా విలేఖరులకు శ్రీ సంజీవరెడ్డి యిలా చెప్పారు:

"సీనియర్ మెంబర్ల సహాయం కాంక్షించి, ముఖ్యంగా ఎన్నికలు దగ్గర పడుతున్నందున వారిని క్రొత్త కార్యవర్గంలో నామినేట్ చేశాను. ఫిబ్రవరి రెండవ వారంలో సాధ్యమయితే ఢిల్లీ కాక, వేరే ప్రాంతంలో క్రొత్త కార్యవర్గం ప్రథమ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో కార్యవర్గం పార్లమెంటరీ బోర్డును ఎన్నుకుంటుంది. కేంద్ర ఎన్నిక సంఘం ఎక్స్‌అఫీషియో సభ్యులు 6 మంది పార్లమెంటరీబోర్డు సభ్యులుగా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘానికి 8 మంది సభ్యులను అఖిల భారత కాంగ్రెస్ సంఘం ప్రత్యేకంగా ఎన్నుకుంది.

కార్యవర్గ సమావేశం ముగిసిన వెంటనే, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశం బీహార్‌లోనో లేక పశ్చిమ బెంగాల్‌లోనో జరుగుతుంది. కాని సమావేశస్థలము యింకా నిర్ణయించబడలేదు."

చైనా క్షుధార్తులకు కెన్నెడీ సహాయం

లండన్ పత్రిక సూచన

లండన్, జనవరి 10: ఈ శీతాకాలంలో చైనాలో క్షుద్బాధకు గురికాగల 65 కోట్ల మందిప్రజలకు ఆహార పదార్థాలు సప్లయి చేయడంద్వారా చైనాకు క్షుద్బాధ నివారించడం కెన్నెడీ (అమెరికా) ప్రభుత్వం మొట్టమొదట కార్యక్రమాలలో ఒకటి కాదగునని కన్సర్వేటివ్ వారాపత్రిక లండన్ డెయిలీ మెయిల్ నేడు సూచించింది.

"దాదాపు 40 ఏళ్ళక్రితం రష్యా ఆకలిచప్పుళ్ళు తీర్చడానికి అమెరికా ముందడుగు వేసింది. రష్యా అమెరికా సహాయానికి ఒప్పుకొన్నది. అప్పటికి అమెరికా ప్రభుత్వం సోవియెట్ ప్రభుత్వాన్ని గుర్తించివుండలేదు.

ఇప్పుడు అమెరికా క్రొత్త అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ చైనాకు ఆహార పదార్థాలు సప్లయి చెయ్యడానికి చర్య తీసుకుంటే ఎంత బాగుంటుంది?" అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

రిపబ్లిక్ దినోత్సవాలలో దీపాలంకరణకు బహుమతులు

హైదరాబాదు, జనవరి 10: ఈ ఏడాది రిపబ్లిక్ దినోత్సవాలకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హద్దుల్లో సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించే రెండు భవనాలకు మొదటి బహుమతిగా 150 రూ. రెండవ బహుమతిగా 100 రూ. ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ముగ్గురితో ఒక సంఘాన్ని నియమించింది కూడా.

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీలు ప్రైవేటురంగంలోనే ఏర్పాటు

కేంద్రం నిర్ణయం: ఏ సంస్థల కిచ్చేది వచ్చేవారం తేలే సూచన

న్యూఢిల్లీ, జనవరి 11: విశాఖపట్నంలోనూ, కొత్తగూడెంలోనూ ఎరువుల ఫాక్టరీలను నెలకొల్పటానికి ప్రయివేటు వ్యాపారస్థులకు అనుమతి ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

ఈ ఫాక్టరీలను నెలకొల్పుతామంటూ ముందుకు వచ్చిన కంపెనీలలో వేటికి అనుమతి ఇచ్చేదీ వచ్చేవారం నిర్ణయం కాగలదట.

ఖాట్మండులో పృథ్వీ జయంతి

రాజు అధికారస్వీకారం పిదప మొదటి బహిరంగసభ

ఖాట్మండూ, జనవరి 10: పృథ్వీ జయంతి సందర్భంగా నేడు జరిగిన బహిరంగ సభకు నేపాల్ రాజ మంత్రులందరూ హాజరయ్యారు. నేపాల్‌ను పరిపాలిస్తున్న 'షా' రాజవంశ స్థాపకుడు పృథ్వి 238 వ జయంతి జాలీయ సమైక్యతా దినంగా ప్రకటితమైంది. గత మాసంలో నేపాల్ ప్రభువు సర్వాధికారాలు స్వీకరించిన తరువాత నేపాల్‌లో జరిగిన ప్రథమ బహిరంగ సభ యిదే. ఈ సభలో ప్రసంగిస్తూ ప్రణాళికా ఆర్థిక శాఖల మంత్రి శ్రీ ఋషికేశ నేపాల్ ప్రజల సమైక్యతను అభ్యర్థించారు.

ఆయన యింకా యిలా అన్నారు: "ఇటీవల మన జాలీయ సమైక్యతపై అత్యాశ్చర్యకరమైన దాడులు జరిగాయి. ఈ విషయాన్ని మహారాజు స్వయంగా సూచించారు. దాడి అనటంలో ఆయన ఉద్దేశ్యం చైనా దాడి అని కానీ, భారత దాడి అని కానీ కాదు. ఈ దాడి కేవలం ఆంతరంగికమైంది. ఈ దాడులు దేశంలోని ప్రాంతీయ తత్వంలో నుండి, సంకుచితత్వం నుండీ ఉత్పన్నమయాయి."

కొలంబో పథకం క్రింద నేపాల్‌కు భారతసహాయం

59-60 లో 18 కోట్లు ఇచ్చినట్లు వెల్లడి: సహాయంలో భారత్‌ది 5 వ స్థానం

న్యూఢిల్లీ, జనవరి 12: కొలంబో పథకం క్రింద 1959-60 లో వివిధ దేశాలకు సహాయం చేయటంలో భారతదేశం 5 వ స్థానం వహించింది. మొదటి నాలుగు దేశాలు వరుసగా అమెరికా, బ్రిటన్ కెనడా, ఆస్ట్రేలియా.

భారతదేశం ఆ సంవత్సరం నేపాల్‌కు 18 కోట్ల రూపాయలు పెట్టుబడి సహాయం చేసింది.

ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొనేవి మొత్తం 11 దేశాలు.

కొలంబో పథక సంప్రతింపుల సంఘం ఆ సంవత్సరం కార్యకలాపాల గురించి తయారుచేసిన నివేదికలో ఈ సంగతులు వున్నాయి. ఈ నివేదిక నేడు ప్రకటించబడింది. ఈ పథకం క్రింద జరిగే సహాయంలో ఎక్కువ భాగం అది వర్ధించే ప్రాంతానికి పలుపలవున్న దేశాలనుంచే లభిస్తోంది. పథకంవర్ణించే ప్రాంతం దక్షిణాసియా, ఆగ్నేయాసియా సహాయం అధికంగా చేస్తున్న దేశాలు ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, న్యూజీలాండ్, బ్రిటన్, అమెరికా, ఇవి కాక పథకం వర్తించే ప్రాంతంలోని దేశాలు కూడా పరస్పరం సహాయం చేసుకోవటం ఆనాటి కౌనాడు అధికమవుతున్నది.

1960 జూన్ వరకూ పథక ప్రాంతపు దేశాలకు ఇతర దేశాలనుంచి ఇంతవరకూ అందిన మొత్తం సహాయం 2857 మిలియన్ పౌండ్లు. 1959-60 లో అందింది. 625 మిలియన్ పౌండ్లు.

దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియాలలోని దేశాలు అభివృద్ధి నిమిత్తం చేసిన ఖర్చు 1957 లో 1187 మిలియన్ పౌండ్లయితే 1958-59 లో అది 1272.4 మిలియన్లకూ, 1959-60 లో 1309.8 మిలియన్ పౌండ్లకూ పెరిగింది. 1960-61 కి అంచనా వేసిన ఖర్చు 1546.8 మిలియన్ పౌండ్లు.

అధికార దుర్వినియోగం

తగదని గవర్నర్ హెచ్చరిక

హైదరాబాదు, జనవరి 11: అధికారులలో ఉన్నవాళ్లు అధికారాన్ని దుర్వినియోగం చేయరాదని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నుడివారు.

సోమవారంనాడు భైన్సాలో బహిరంగసమావేశంలో ఉపన్యసిస్తూ "ప్రజలు నిజాయితీ లక్షణాలను అలవరచుకోవాలి. ప్రభుత్వ కార్యకలాపాల్లో జరిగే ఆలస్యము, బ్లాక్ మార్కెటింగ్, ఇంకా ఇతర దురభ్యాసాలను నిర్మూలించటంలో ముందడుగు వేయాలి" అని ఉద్బోధించారు.

భైన్సా పురపాలక సంఘాధ్యక్షుడు, సభ్యులు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ, "పురపాలక సంఘాభివృద్ధి సంతృప్తికరంగావున్నది. నీటిసరఫరాపథకం మంజూరు విషయంలోను, సిమెంటురోడ్డు నిర్మాణ విషయంలో అవసరమైనచర్య తీసుకుంటాను" అని చెప్పారు.

అదిలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ బాపురావు, పైరెంటికి అనవసరమైన ఋణమును మంజూరుచేసే విషయం పరిశీలించవలసిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

నిర్మల్‌కు వెడుతూ, 16 మంది వాటాదారులతోను, మొత్తంగు 16 వేల వాటాధనంతో స్థాపించిన "సుమతి సబ్బు" ఫ్యాక్టరీని గవర్నర్ సందర్శించారు.

సుమతిసబ్బు పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి గవర్నర్‌ను ఆహ్వానించారు. ఉత్పత్తి పెంచేందుకు నిజాయితీతో కృషిచేయవలసిందని గవర్నర్ హితవు చెప్పారు కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి గవర్నర్ వెంట ఉన్నారు.

కొత్తగూడెం ఫ్యాక్టరీని మొదట ఆంధ్రప్రభుత్వమే నెలకొల్పదలచింది. కాని దరిమిలాను ఆ పుద్దేశం విరమించుకొని, కేంద్రప్రభుత్వం దానిని నెలకొల్పదలచుకొంటే తనకు అభ్యంతరంలేదని తెలియజేసింది. కేంద్రప్రభుత్వం ఇప్పుడు ఆ ఫాక్టరీని ప్రయివేటు వ్యాపారస్థులకు ఇవ్వ నిర్ణయించి, ఇందులో వాటాలేమైనా తీసుకొంటారా అని ఆంధ్రప్రభుత్వానికి వ్రాసింది. వారి జవాబుకోసం ఎదురు చూస్తోంది.

ఇదిగాక వుండగా ఉత్తర ప్రదేశ్‌లోని ఘోరక్‌పూర్‌లో ఒక ఎరువుల ఫాక్టరీని ప్రభుత్వ యాజమాన్యాన నెలకొల్పదలిచారు. ఇందుకు సహాయం చేస్తారా అని జపాన్‌ను అడిగినట్లు తెలిసింది.

జపాన్ లోగడ అస్సాంలోని నహర్‌కటియా అనేచోట ఒక ఎరువుల ఫాక్టరీని నెలకొల్పటానికి తోడ్పడుతాయని తెలియజేసివుంది. కాని అందుకు సంబంధించిన పరపతి ఏర్పాట్లు ఆలస్యం అవటంవల్ల, బ్రిటన్ సహాయంతో ఆ ఫాక్టరీని కట్టించటం ప్రారంభించారు. అందుచేత వెనక చేసుకున్న సహాయాన్ని ఘోరక్‌పూర్ ఫాక్టరీకి చేస్తారా అని ఇప్పుడు జపాన్‌ను మళ్లీ అడిగారు.

ప్రయివేటు వ్యాపారస్థులకు అనుమతించే ఫాక్టరీలు మరి రెండుకూడా వున్నాయి. వాటిలో ఒకటి మధ్యప్రదేశ్‌లోనూ ఇంకొకటి రాజస్థాన్‌లోనూ నెలకొల్పుతారు. ఈ నాల్గు ఫాక్టరీలనూ నెలకొల్పే భారతీయ పారిశ్రామికులు విదేశీసహాయం తెచ్చుకొనేందుకూ, ఈక్విటీ పెట్టుబడిలో విదేశీ కంపెనీలకు స్వల్పమైన వాటా ఇవ్వటానికి కూడా ప్రభుత్వం అనుమతిస్తోంది.

పంజాబ్ సరిహద్దు ప్రాంతాల మార్పిడి

17 వ తేదీన జరుగుతుందని ప్రకటన

రావల్పిండి, జనవరి 10: నిరుడు పంజాబ్ విషయమై జరిగిన భారత పాక్ సరిహద్దు వప్పందాన్ననుసరించి ప్రాంతాల మార్పిడి 17 వ తేదీన జరుగుతుందని పాక్ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ అహసుద్దీన్ నేడు ప్రకటించారు. వప్పందం అమలుకు జిల్లాస్థాయితో సంఘాలు ఏర్పాటవుతున్నాయన్నారు.

ఉత్తర కటాంగాలో యుద్ధనివారణ కృషి

షోంబేతో సమితి ప్రతినిధి సమాలోచనల వైఫల్యం

ఎలిజబెత్ విల్లి, జనవరి 10: కాంగో జాతీయ సైన్యం ఉత్తర కటాంగాలో ప్రవేశించటంవల్ల ఏర్పడిన పరిస్థితిని చక్కదిద్దటానికి గత రాత్రి కటంగా అధ్యక్షుడు షోంబే, సమితి ప్రతినిధి బెరెండ్సెన్ జరిపిన సమాలోచనలవల్ల ఫలితం ఏమీ కలగలేదు.

షోంబే కార్యాలయం ఈ సమాలోచనల గురించి చేసిన ప్రకటనలో ఇట్లా వుంది: సమితి ప్రధాన కార్యదర్శికి కాంగోలో సైనిక సలహాదారుగావుంటున్న జనరల్ ఇంద్రజిత్ రిత్వీ షోంబే గత అక్టోబరు 17 వ ఒక ఒప్పందం చేసుకొని వున్నారు. దాని ననుసరించి కటంగాలో తిరుగుబాటుదార్లను నిరాయుధం చేయవలసిన బాధ్యత సమితిదై వున్నది. ఆప్రకారమే అప్పట్లో ఉత్తరకటంగా తిరుగుబాటు చేసిన బలుబా జాతి వారిని నిరాయుధంచేసి, ఆ ప్రాంతాన్ని తటస్థ ప్రాంతంగా చేయటమైనది. ఇప్పుడు కివూ రాష్ట్రం నుంచి 600 మంది కాంగో జాతీయ సైన్యం సిబ్బంది ఉత్తర కటంగాలో ప్రవేశించారు. వీరిని కూడా నిరాయుధం చేయవలసిన బాధ్యత వెనుకటి ఒప్పందం ప్రకారం సమితిమీద కలదని షోంబే అన్నారు. కానీ ఆ ఒడంబడిక స్థానికంగా తిరుగుబాటు చేసినవారి విషయంలోనే వర్తిస్తుందనీ, బయటినుంచి వచ్చే సైనికుల విషయంలో కాదనీ సమితి ప్రతినిధి అన్నారు. ఈ వాదాన్ని షోంబే తిరస్కరించారు.

అసలే విషమంగావున్న పరిస్థితిని మరింత విషమం చేసే పని ఏదీ చేయవద్దని ఆ సైనికులకు నచ్చచెప్ప ప్రయత్నించినట్లే షోంబేకి కూడా నచ్చ చెప్పటానికి గత రాత్రి సమావేశంలో ప్రయత్నించటమయిందని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉత్తర కటాంగానుంచి ఉపసంహరించుకోవలసిన అవసరతను ఎత్తి వచ్చిన సేనలకు నచ్చచెప్పేందుకు మనోనోలోని సమితి సేనలు ప్రయత్నిస్తున్నవని కూడా సమితి ప్రతినిధులు చెప్పారు.

ఆంధ్రలో వర్షసూచన

మద్రాసు, జనవరి 11: రాయలసీమ కోస్తా ఆంధ్రలో 13 వ తేదీ ఈ లోపున చెదురుగా వర్షంపడే సూచనలున్నవి. తెలంగాణా జిల్లాలలో వాతావరణం పొడిగా ఉంటుంది.

మద్రాసులో నిన్నటినుంచీ అడపాదడపా జల్లులు పడుతున్నవి. బంగాళాఖాతంలో ఆగ్నేయంగా నిన్న ఏర్పడిన వాయుగుండం మళ్ళీకూభీముఖంగా కదలి తూర్పుకూడివద్ద కోస్తాదాటింది.

రైల్వే మేనేజర్ బండితో గూడ్సుబండి 'ఢీ'

9 బోగీలు తునాతునకలు: 13 మందికి గాయాలు

జహీరా, జనవరి 10: తూర్పు రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ఎస్. ఖాన్ యొక్క రైలుబండిలో ఒక గూడ్సు బండి ఢీకొనటంతో 13 వ్యక్తులు గాయపడ్డారు. గూడ్సుబండిలోని ఏడు బోగీలు, మేనేజర్ బండిలోని రెండు బోగీలు తునాతునక లైపోయాయి. ఇక్కడికి 36 కిలోమీటర్ల దూరాన ఉన్న గోమోహ్ రైలుస్టేషనువద్ద నిన్నటిఉదయం ఈ సంఘటన జరిగింది.

జనరల్ మేనేజరు రైలు గోమోహ్ స్టేషనువద్ద మెయిన్‌లైన్‌పై నిలబడి ఉండగా డీజెల్ ఇంజనుతో వస్తున్న రైలుబండి అదే లైనుమీదికివచ్చి మేనేజరు రైలును గుద్దుకుంది.

గాయపడినవారిలో ముగ్గురిని వెంటనే దగ్గరనేవున్న వైద్యశాలలో చేర్చారు.

గాయపడిన జనరల్ మేనేజర్ బృందంలో వివిధశాఖాధిపతులుకూడా ఉన్నారు. వీరంతా సాంబత్సరిక తనిఖీకై గోమోహ్ వచ్చిఉన్నారు.

ప్రమాదవార్త వినగానే ధన్‌బాద్ నుండి వైద్యసహాయం రప్పించబడింది.

జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ఎస్. ఖాన్ మధ్యాహ్న సమయానికి గోమోహ్ నుండి వెళ్ళిపోయారు.

తాడేపల్లి సమితి కార్యాలయ సమస్య

తాడేపల్లిగూడెం, జనవరి 9: తాడేపల్లిగూడెం పంచాయతీ సమితి కార్యాలయం ప్రస్తుతం పురపాలక సంఘ ప్రాంతంలోవుంది. దీనిని మరొక చోటికి మార్పు చేయాలని వచ్చిన తీర్మానం సమితి అయిదు సమావేశాలనుంచి వాయిదా వేస్తున్నారు.

సమితి అధ్యక్షుని ఎన్నిక అనంతరం అందరూ సుప్రద్భావంతో వాదోపవాదాలు లేకుండా వ్యవహరిస్తున్నారు. కార్యాలయం మార్పు యోచన పరిణామాలు ఎలా వుండకలవోనని దీనిని ఇలా వాయిదా వేశారని తెలుస్తున్నది. (స్వ. వి.)

ముఖ్యగమనిక

మా వద్ద యిన్ని రోజులనుండి రిప్రజెంటేటీవుగా పనిచేయుచున్న శ్రీ యు. యన్. చిత్తాగారు ది 7-1-1961 నుండి మానుకొన్నారు. గాన మా స్నేహితులకు, వ్యాపారస్థులకు యిందు మూలముగా తెలియజేయడమైనది. గనుక యిక మీదట వారితో మా కెట్టి సంబంధములేదు.

మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, B.com
క్లాతుబజారు, గుంటూరు-1.

తుబీర పరిశ్రమలపై క్రొత్త పుస్తకం

వివిధ లాభసాటి పరిశ్రమలపూర్తి వివరములు, అందుకు అవసరమైన ముడిసరకులు యంత్ర పరికరాలు లభించే ప్రదేశములు, తెలుపబడియున్న వి.భర రు.8-50 పోస్టేజి రు. 1. Cottage Industry (AME-169) Post Box 1262, Delhi

మదరాసు రేసులు
1960-61
(S.I.T.C. రేసింగు రూల్సు ప్రకారం)
శనివారం - 14-1-1961
ది సౌత్ ఇండియా డర్బీ స్టేక్స్
ది జమ్షుస్టడ్ గోల్డ్ కప్
ఆదివారం - 22-1-1961
ది ఎస్. ఐ. టి. సి. కప్

దొంగలనుండీ, క్రూరమృగముల నుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనము, యాత్ర, నాటకములకు చాల ఉపయోగమైనది ఆటోమేటిక్ ఆరు తూటాలు గలది, లేలికైనది. దీనిప్రకాశమైననుంటి మిమ్ము ఆపదలనుండి రక్షించును.

ధర సెం. 777 888 999
రు. 6 8 13

25తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరుకేసు రు. 4. లైసెన్సు అనవసరం. పోస్టేజి రు. 2. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగుఉచితం.

AMERICAN TRADERS
P. B. No. 4081 BOMBAY-7.

పంచాయితీ సమితి, మండవల్లి

నోటీసు

కృష్ణాజిల్లా, కైకలూరుతాలూకా, మండవల్లి పంచాయితీ సమితిలో, అభివృద్ధి పనులను నిర్వర్తించుటకు మండవల్లి పంచాయితీ సమితి బ్లాకులో తమ పేరు కంట్రాక్టర్లుగా రిజిస్టరు చేయించుకొనగోరు అభ్యర్థులు, మండవల్లి పంచాయితీ సమితి బ్లాకుడెవెలప్‌మెంటు ఆఫీసరుగారికి దరఖాస్తు పంపుకొనుచు, తమ పేరు రిజిస్టరు చేయించుకొనుటకుగాను రూ 25/-లు "మండవల్లి పంచాయితీ సమితి ఫండు" అను హెడ్డునకు కైకలూరు సబ్‌ట్రెజరీలో చలానాకట్టి, సదరు చలానా, మరియు తమ యోగ్యతలను తెల్పుచు తహసీలుదారువారివద్ద నుండి పొందబడిన సాల్‌వెన్సీ సర్టిఫికేటును దరఖాస్తుతో జతపర్చి 10-2-1961 లోగా పంపవలెను.

(సం) జె. వి. సరసింహము,
బ్లాకుడెవెలప్ మెంటుఆఫీసరు, మండవల్లి.

కేరళ టీ - కాఫీ సెట్లు

రోజూ వాడకానికి
చవుకైనవని, అందమైనవని
పేరుగాంచినవి

దివ్యమైన పనితనము

మనోహరముగా చిత్రించిన అందమైనడిజైనులు, రంగులలో దివ్యమైనపింగాణీ సామానులు-మిక్కిలి చవుకైనవి.

కేరళలో మాత్రం కనిపించు సున్నితమైన పింగాణిమట్టితో తయారు చేయబడినవి.

కేరళ ప్రపంచ మంతటలో మిక్కిలి సన్నమైన పింగాణి మట్టిని తయారుచేయుచున్నది. ప్రపంచములోతయారైన శ్రేష్ఠమైన పింగాణిసామానులతో సరిహుగటానికి ఇదే కారణము. క్లబ్బులు, కాఫీనులు, మెస్సులు హోటళ్లు తమ మోనోగ్రాం ముద్రలతో ప్రత్యేకముగా పింగాణి సామానులు తయారు చేయుటకు, ప్రకటనలకు, బహుమతులకు ఉపయోగించు అష్ట్రేలు, పేపర్-వై

తలనొప్పా ?
ఒళ్ళు నొప్పులా ?

ఒంట్లో బాగుండ లేదా ?

'ఆస్ప్రో'వాడి
పూర్తి స్వస్థతను
పొందండి

మీకు 'ఆస్ప్రో' మాత్రమే కావలెను —

ఎందుకంటే, 'ఆస్ప్రో' రెండు మాత్రలలో పూర్తి పరిమాణములో చాల శక్తివంతముగా సురక్షితముగా జ్వరమును తగ్గించుటలో ప్రపంచమందంతటగా గుర్తింపబడిన ఔషధములు కలవు.

కొన్ని వందల సంవత్సరములు నుండి పేరొంది, నమ్మకగల యీ శుద్ధమైన ఆధునిక ఔషధము మీకు 'ఆస్ప్రో'లో లభించును

'ఆస్ప్రో'ను నమ్ముటకు నిదర్శనము
ప్రపంచమందంతటా లక్షలాది వారపనే ప్రజలకు తప్పకుండా, సురక్షితముగా నిమ్మక్షి కలిగించుటకు ప్రతి రోజా డాక్టరులు సత్వరం 'ఆస్ప్రో'తో గల యీ చురుకైన ఔషధమును వాడుచున్నారు.

నికోలాన్‌వారి తయారు



'ఆస్ప్రో' సేవించండి
మరల నిజముగా స్వస్థత పొందండి

A.S.R.-1961. భారతదేశమంతా ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : ప్యారీ & కంపెనీ లిమిటెడ్

పంచాయతి సమితి కార్యాలయం, రుద్రవరం
ఆళ్ళగడ్డతాలూకా కిర్నూల్ జిల్లా

టెండరు నోటీసు

క్రింద పేర్కొనబడిన పనులకు 28-1-61 తేదీన సాయంత్రం 4 గంటల వరకు రుద్రవరం పంచాయతీ సమితి కార్యాలయంలో రుద్రవరం పంచాయతీ సమితి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడి ఆ రోజా సాయంత్రం 5 గంటలకు తెరువబడును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం.	ధరావతు నగదు	టెండరు ఖరీదు
		రు.	రు.	రు.
1.	బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి వసతిగృహము కట్టుట	9,000	225-00	4-08
2.	ఎస్సెటెంపను ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 1 కట్టుట	18,500	887-50	4-08
3.	ఎస్సెటెంపను ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 2 కట్టుట	18,500	887-50	4-08
4.	ఎస్సెటెంపను ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 3 కట్టుట	18,500	887-50	4-08
5.	ఎస్సెటెంపను ఆఫీసర్సు వసతి గృహము బ్లాకు 4 కట్టుట	18,500	887-50	4-08

టెండరు షెడ్యూలు ఫారములు 20-1-61 వ తేదీనుండి 27-1-61 వరకు ఆఫీసు పనిచేయు కాలములో పంచాయతి సమితి, రుద్రవరము కార్యాలయములో పొందవచ్చును. టెండరుతోపాటు ధరావతు సొమ్మును. "రుద్రవరము పంచాయతీ సమితి నిధికి" ఆళ్ళగడ్డ సబ్ ట్రెజరీలో కట్టి నదరు చెలాన్లను జతపరచి సంపవలెను.

టెండరుదార్లు రుద్రవరము పంచాయతీ సమితిలో రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా చేరి టెండరు పాటవలెను.

మిగతా విషయము లన్నియు పంచాయతి సమితి రుద్రవరము కార్యాలయములో విచారించవచ్చును.

(సం) పై. మస్తాను,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, రుద్రవరము.

శ్రీనాథలంగర

ఆంధ్రప్రదేశ్ జాతీయ కుస్తీపోటీలు ప్రారంభం

గుంటూరు, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ జాతీయ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలు నిన్నటినుంచి ఇక్కడ గాంధీ పార్కులో ప్రారంభమైనాయి. ఈ పోటీలను అఖిలభారత పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్, రాష్ట్ర శ్రీ జాతుండలీ ఉపాధ్యక్షులు శ్రీ శివకుమార్ లాల్ ప్రారంభంచేశారు. రాష్ట్ర వస్తాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీహరిరావు అతిథులను పరిచయం చేశారు. అతిథులకు అఖిలభారత కుస్తీ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ దివాన్ ప్రతాప్ చంద్ స్వాగతం చెప్పారు.

శ్రీ శివకుమార్ లాల్, శ్రీ దివాన్ ప్రతాప్ చంద్‌లు కుస్తీని గురించి, కుస్తీయొక్క ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు. "దక్షిణదేశంలో, ఒక్క ఆంధ్రప్రదేశ్ లోతప్ప తక్కిన చోట్ల యీ కుస్తీ విద్య క్రమంగా నశించిపోతున్నందుకు" దివాన్ ప్రతాప్ చంద్ విచారాన్ని వ్యక్తంచేశారు. కుస్తీ విద్యలను ప్రోత్సహించవలసిన అవసరాన్ని గురించి శ్రీ శివకుమార్ లాల్ ఉద్బోధించారు.

ఈ పోటీలు దాదాపు 100 మంది వస్తాదులు (18 రాష్ట్రాలవారు) పాల్గొంటున్నారు. ఉదయ చంద్, సజ్జన్ సింగ్, లీలారాం, ఎల్. కె. పాండే, రాంధన్ మొదలైన అంతర్జాతీయ ఖ్యాతిగల వస్తాదులు వచ్చారు.

నిన్న 16 ఆటలు జరిగాయి. ఈ ఆటలలో జమేదార్ లీలారాం అత్యద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు. ఉదయ చంద్, రాకుసింగ్‌ల కుస్తీ గూడా చాలా బాగుంది.

RED FORT
Pen and Ink
రెడ్ ఫోర్టు
పెన్ ఇంకు
వారి
సులభ్యమునకు
ETHIRAJ INDUSTRIES
MADRAS-1

రుద్రవరముపంచాయతి సమితి

నోటీసు

కర్నూల్ జిల్లా, ఆళ్ళగడ్డతాలూకా, రుద్రవరము పంచాయతి సమితి ఏరియాలోని గ్రామములలోగల ఇంజనీరింగు పనులను నిర్వహించుటకు కంట్రాక్టరుగా నుండగోరు వారు, అనుభవజ్ఞులుగా యుండి, వారి పేర్లను రిజిష్టరు చేసికొనుటకు దరఖాస్తుదారులు రు 25/- (యిరువది అయిదురూపాయలు) ఆళ్ళగడ్డ తాలూకా, సబ్ ట్రెజరీలో రుద్రవరము పంచాయతి నిధికి 20-1-1961 తేది లోపుగా చెల్లించి చలానా దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. ఈ సొమ్ము తిరిగిచెల్లింపబడదు. దరఖాస్తుదారుల లోగడ పి.డబ్ల్యు.యు.డి. హౌసెస్ డిపార్టుమెంటులో కంట్రాక్టరుగా పనిచేసి అయి యున్నయెడల ఎంత మొత్తమువరకు పనిచేయ అర్హత సర్టిఫికెట్టు దాఖలు చేయవలయును. లేనిచో తహసీలుదారువద్ద పొందిన ఆస్తి వివరములు తెలుపుపత్రము దరిస్థితి సర్టిఫికెట్టు జత పర్చవలయును.

(సం) పై. మస్తాన్,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్,
రుద్రవరము.

రొజా పుప్పలేహ్యము

అతిశీఘ్రం, గర్భవాతం, మూలబద్ధకం, హరించి దీర్ఘకాల విరోచనము శీఘ్రశక్తి కలిగించును. 5 తుః డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు, కావాలంటే ఉచితం.

పి. శ. ఏ. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరిడేపి, నెల్లూరు జిల్లా.

టెండరు నోటీసు

1961-62 సంవత్సరానికి కడపజిల్లా పరిషత్తుకు అవసరమైన అచ్చుపనులకు టెండర్లు కడపజిల్లా పరిషత్తు ఆఫీసులో 27-1-61 తేదీ సా॥ 4 గంటలవరకు దాఖలుచేసికొనబడి సా॥ 5 గంటలకు జిల్లాపరిషత్తు కార్యదర్శి చే తెరువబడును. నిర్ణయించిన కాలములోగా దాఖలుచేయని టెండర్లు నిరాకరింపబడును. టెండరు షరతులు పగైరాలు కావలసినవారు రు 1/- మాత్రము కడపజిల్లా పరిషత్తు ఆఫీసులో చెల్లించి పొందవచ్చును. ఈసొమ్మును మనియార్డరు ద్వారా చెల్లించవలెనుగాని స్టాంపులు పగైరాల మూలంగా చెల్లించరాదు.

(సం) పి. జి. రెడ్డి,
చైర్మన్.
కడపజిల్లా పరిషత్తు, కడప.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, జనవరి 11:

నవరసు (8 గ్రాములు)	రు. 91.50
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 119.35
మూసా బంగారం 10 గ్రాములు	రు. 117.25
వెండి దిమ్మెలు రెడి (1 కిలోగ్రాము)	రు. 202.50
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.10
వేరుశనగ నూనె (226.66 కిలోగ్రాము)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యస్. ఎ. రెడి	రు. 438
ఆముదం (226.80 కిలోగ్రాము)	
తిరువత్తూరు	355
వేరుశనగపప్పు (80 కిలోగ్రాము)	
మొదటి రకం ఎండాకాలపు కోరమాండల్ పంట	75/75.50
వేరుశనగకాయలు (16.5 కిలోగ్రాము)	73/73.50
క్వీలన్ యం. యస్.	రు. 47—00
ఆరోన్	రు. 46—25
రాజా	రు. 46—25
మిరపకాయలు (1 కిలోగ్రాము)	రు. 2—15

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, జనవరి 10 :

మార్పి వాయిదా ధరలు శుచేర ఇలా వున్నవి.

ప్రారంభ ధర	32.05
ముగింపు ధర	32.05

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 11 :

కాండి రెడి	రు. 300-70
బంగారం రెడి	రు. 117-50
వజరస్	రు. 90-50

మేనర్స్
గ్రైప్ మిక్చర్
వాడి
మఖముమీద చిరునవ్వు రావడము చూడండి

మేనర్స్ గ్రైప్ మిక్చర్ పొట్టలో యొక్క వాయు రోగము, పిడికిలి తిగబెట్టు రోగమును శీఘ్రముగా నివారించును. పక్క నున్నవారు కలగకుండునట్లు అవ్యవస్థలను కాకుండా చేయుటలో మాత్రమే అది సహకరించును.

ఇది ఒక మేనర్స్ ఉత్పత్తి

లావణ్య

క్రొత్తదైన టాయిలెట్ సబ్బు
మిక్కిలి అందమైన మిక్కిలి
సౌందర్యమైన దేహ కాంతికి

లావణ్యయొక్క శ్రేష్ఠమైన మరులు గొలిపే సువాసనలు మిమ్ములను రోజంతా యౌవనవంతముగను, తాజాగను నుంచును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

ఆంధ్రమహాజనులకు మాసంక్రాంతి శుభాకాంక్షలు!

అంతటి విశిష్ట సాంఘికగాథ యిటీవల చూడలేదని ముక్కోటి ఆంధ్రులు ముక్తకంఠంతో ప్రశంసిస్తున్న మహోన్నత చిత్రం!

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

4 వ వారం

మాబాబు

దర్శకత్వం టి. ప్రకాశరావు + నిర్మాత డి. వి. ఎస్. రాజు...

రచన సీమూర్రాలక్ష్మి సంగీతం టి. చిలపతిరావు కెమెరా కమల్‌ఘోష్ కళ కళాధర్

ఆంధ్ర వాణి పిక్చర్స్ విజయవాడ + నైజాం శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ సికింద్రాబాద్ + సీడెడ్ విజయ పిక్చర్స్ గుంతకల్ +++++

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: B. Sambha Prasad. Phone: Madras, 2644 21747 & Hyderabad 5703.